"లేదు. నువ్వు నిర్మలంగ నిద్రపోయి ఎన్నాళ్ళయింది"

"నేను హాయిగ ఆనందపడి!"

"ఏమిటా ఆనందం?"

"నేను పిచ్చివాడివి. లేకపోతే నీడతో మాట్లాడట మేమిటి?"

"తప్పించుకోకు. నువ్వు మారకపోతే దెబ్బతింటావ్, ఎదురుదెబ్బతగిలాక విచారించి లాభంలేదు. నువ్వు లంచాలు తీసుకోవడం మానాలి"

"మానను... మానను..."

సుబ్బారావు అరుస్తూ కిందికి వంగి, రాయందుకుని, పైకి వేగంగ లైట్‌మీదికి విసిరాడు.

బల్బుపగిలిపోయింది. నీడ చీకటిలో కల్సిపోయింది.

సుబ్బారావు వెర్రిగానవ్వాడు.

పీడవిరగడయింది...

"నీకింక అర్థంకాలేదు సుబ్బారావు. నేను నీతోటే ఉంటాను. ఉన్నాను. కాంతి ఉన్నప్పుడయితే కనబడతాను. లేకపోతే లేదు. నీ చర్మ చక్షువులకు ఏ వస్తువు కనబడాలన్నా కాంతి అవసరం. నాపట్లకూడ అంతే అనుకుంటున్నావు నువ్వు. కాంతిని పగలకొట్టి, కళ్ళను పొడుచుకున్నంత మాత్రానా, నేను లేననా! ఉన్నాను, ఉంటాను. నువ్వు ఋజుమార్గానికి కొచ్చినదాక నిన్ను వెంటాడుతాను-"

సుళ్ళుతిరుగుతు, చీకటి, సుడిగుండంలా సుళ్ళు తిరుగుతు, అతని చుట్టు చీకటిలోనుంచి మాటలు సుడులు తిరుగుతు-.

ఆ చీకటినుండి - ఇంటివైపు - వెలుగువైపు పరుగెత్తాడు సుబ్బారావు.

సుబ్బారావు ఋజుమార్గాన పడలేదు.

లంచాలు మానలేదు.

నీడ అతనితో పట్టుపడుతూనే ఉంది.

కాని అతను లొంగలేదు.

సుబ్బారావు ఒక విషయం గమనించాడు.

ఒంటరిగ ఉన్నప్పుడే ఆనీడ అతన్ని వేధిస్తుంది.

కనుక వీలైనంతవరకు ఒంటరిగ ఉండకుండా స్నేహాలు, వ్యాపకాలు పెంచుకున్నాడు.

ఐతే ఆనీడ పీడ మరొకరకంగ తీరింది.

సుబ్బారావును లంచం తీసుకునేటప్పుడు పట్టుకుని సస్పెండ్ చేసారు.

ఉద్యోగం పోయింది.

మనసుగొడవ తీరిందిగాని,

ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అయ్యాయి.

సుబ్బారావుమీద దయతలచి, క్లబ్బులో పరిచయమున్న ఒక కంట్రాక్టరు గుమ్మస్తాగ పెట్టుకున్నాడు.

ముఖ్య అవసరాలకే సరిపోయే జీతం.

ప్రతిదీ సర్దుకుపోవాలి.

దురలవాట్లకు వీలులేదు.

ఎదురుదెబ్బ, ఆ గాయం ఇంకమానలేదు.

సుబ్బారావు పరిస్థితుల ప్రభావంవల్ల మారాడు...

ఇట్లా రెండేళ్ళు గడిచాయి.

కంట్రాక్టర్ స్కూటర్ ఏక్సిడెంట్‌కులోనయి, రెణ్ణెల్లు హాస్పిటల్‌లో గడిపాడు.

అంతవరకు నమ్మకంగ ఉన్న సుబ్బారావు ఆయన కింద గొయ్యితవ్వాడు.

ఆ రాత్రి

దొంగలెక్కలు తయారుచేస్తున్నాడతను.

"సుబ్బారావ్"

ఈసారి వెనక్కుతిరగి చూడలేదతను. ఆపిలచేదెవరో అతనికితెలుసు

"అన్నంపెట్టిన చెయ్యి సుబ్బారావ్"

అతనువంచిన తలెత్తలేదు. చేస్తున్నపని ఆపలేదు

"కృతఘ్నుడి శవంకుక్కలుకూడముట్టవంటారు"

అతను మాట్లాడలేదు.

'ఒక్కక్షణం ఆలోచించుకో, ఆయనే నిన్ను దగ్గరకు తీయకపోతే ఏమైపోయేవాడివి. నిన్నెంతమర్యాదగ చూసాడు. స్నేహితుడిలా గౌరవించాడు. అలాంటి మనిషికి ద్రోహం తలపెట్టావ్-. ఇంత దిగజారిపోతావనుకోలేదు"

సుబ్బారావు కలం ఆగిపోయింది.

తలెత్తి నిశతంగ చూసాడు.

అతని మనస్సులో ఒక ఆలోచనమెదిలింది.

"వద్దు - ఆపనిమాత్రం చెయ్యకు, మరీ దిగజారిపోతావ్"

ఆక్రందన విన్పించిందా కంఠం-.

నిర్లిప్తిగనవ్వుకుంటు, తనపనిలోమునిగిపోయాడతను.

సుబ్బారావు కంట్రాక్టరును రెండు లక్షలకు ముంచి ఉద్యోగం మానేసాడు.

స్వతంగ కంట్రాక్టులు చెయ్యడం ఆరంభించాడు. స్వంత ఇల్లుకట్టాడు. స్కూటరుకొన్నాడు. కాని తృప్తి లేదు. ఇంకా సంపాదించాలి, ఇంకాపైకి పోవాలి; కార్లలో తిరగాలి, విమనాల్లో విహరించాలి-.

చాలాకష్టపడి పెద్దకంట్రాక్టు సంపాదించాడు.

అందినచోటల్లా అప్పుచేసి పనిసాగించాడు-.

మధ్యలో కొత్త ఇంజనీర్ వచ్చాడు.

పని బాగుండలేదని పేచీపెట్టి బిల్లులు ఆపాడు.

డబ్బు ఆశచూపాడు లొంగలేదు.

రాజకీయనాయకుల్ని పట్టుకుని బదిలీచేయించాలని చూసాడు-

కుదరలేదు.

ఎలా సాధించాలి-.

అతనికేం బలహీనతలున్నాయి-. ? -.

చేటి ఆసరాతో పనిచక్కబెట్టుకోవాలి?-

చివరకు బంట్రోతుద్వారా అసలు విషయం తెలిసింది-.

అతను స్త్రీలోలుడు-.

"మీకు తెలియందేముంది సార్! బజారుసరుకుతో సరిపెట్టేరు. మొదటికే మోసం!... అయ్యగారికి వాళ్ళంటే అసహ్యం... సంసారపక్షంగ ఉండాలి. ఈమధ్య సినిమాహాల్లో మీరు అమ్మగారు కనబడ్డారట-

ఆమె అందాన్ని ఒకటేమెచ్చుకోవడం, మీరు ఆయన్ని డిన్నర్‌కి ఇంటికిపిలవండి. తర్వాత పనుందని బైటికెళ్ళండి. ఆయన తృప్తిపడ్డారా మీపని ఖాయం-"

కాని భార్యనొప్పించడం ఎట్లా?-

ఆమె ఆశ్చర్యపడింది.

కోప్పడింది.

ఏడ్చింది

ఈసడించుకుంది-.

సుబ్బారావు పట్టువదలలా-.

కొట్టాడు

బెదిరించాడు

ఆమెను పిల్లల్ని బజారులోకి నెడతానన్నాడు.

ఆమె లొంగలేదు-.

కాల్చాడు, వాతలుపెట్టాడు

లొంగకపోతే చంపుతానన్నాడు-.

ఒకరోజులో తేలేదికాదు.

నాల్గురోజులకు తనేలొంగుతుంది.

సుబ్బారావు విస్కీతాగుతు సేదతీర్చుకుంటున్నాడు.

లోపలినుంచి ఏడ్పువినబడుతుంది.

చేతులు నొప్పిపుడుతున్నాయి.

ఐనా లొంగలేదు.

చూద్దాం. ఎట్లా దారికిరాదో!-.

"సుబ్బారావ్"

అతనిచేతిలోని గ్లాసు జారిపోయింది-.

"ఇంతనికృష్టుడననుకోలేదు. సిగ్గులేదూ! కట్టుకున్న దాని మానాన్నిఅమ్మి సంపాదిద్దామనుకున్నావా-"

సుబ్బారావు వినలేకపోయాడు.

ఒక్కఉదుటున లేచాడు.

కోపంతో బసులుకొట్టాడు.

బాటిల్ గోడకు విసిరికొట్టాడు.

పగిలి, తడి చిమ్మింది.

తడిసిన ఆ ఆకారం గొంతుపట్టుకున్నాడు.

ఎన్నాళ్ళనుండో చేద్దామనుకున్నపని-.

అసలా అవరోధమేలేకపోతే తనేపైనా సాధించగలడు.

తన ఆశలకు సంకెళ్ళువేస్తున్నదిదే-.

దానిగొంతు నులిమి-.

అవును గొంతునులిమి-.

మాటలు పెగలకుండ

ఊపిరాడకుండ

ఆనీడకిక ఉనికిలేకుండ చేసాడు.

తర్వాత సుబ్బారావు చాలసాధించాడు. ఎంతో ఎదిగిపోయాడు. దేశాన్ని ఏలేవాళ్ళలో చేరాడు. ప్రపంచాన్ని అమ్మడానికి పథకాలు వేసేవాళ్ళలో ఒకడయ్యాడు-.

కాని

బొట్టునెత్తురు చిందకుండ

మరొకరికి తెలియకుండ

జరిగిపోయిన ఆ హత్య

ఎంత ఘోరమైందని